


ధాన్యం కొనుగోలులో అలసత్వం వహించరాదు

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 14 ఏప్రిల్, 2024 | పేజీలు : 5

## అకాల వర్షాల కారణంగా...

# కొనుగోళ్లను వేగవంతం చేయాలి


అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

ప్రజాపక్షం /నల్లగొండ : అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. గత రాత్రి కురిసిన అకాల వర్షం దృష్ట్యా శనివారం ఆయన ఆర్జాలబావి, ఎస్ఎల్బీసీ, కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిస్థితులను పరిశీలించారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని , వర్షానికి ధాన్యం తడవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## మోడీ పాలనలో ఆర్థిక స్థితి దిగజారింది

**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**



ప్రజాపక్షం/చౌటుప్పల్ : బిజెపి ప్రభుత్వం దేశాన్ని పాలించిన పదేళ్ల కాలంలో ప్రజల ఆర్థిక స్థితులను దిగజార్చింది. నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలతో దేశంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ విద్యార్థి దశ నుండే పార్టీలో కొనసాగుతూ 35 ఏళ్లుగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. మూసీ నది ప్రక్షాళన, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులపై అలుపెరగని పాదయాత్ర, పోరాటాలు నిర్వహించిన జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అయితగోని విజయ్కుమార్, సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్డి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహా, సంస్థాన్నారాయణపురం మండలకార్యదర్శి దోడ యాదిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రాణనష్టం జరగకుండా చూసుకోవాలి

ఫుడ్ పాయిజన్‌కు కారణమైన వారిని సస్పెండ్ చేయాలి : ఎఐఎస్ఎఫ్

మెయిన్‌లో

# జిల్లాలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

**సత్ప్రవర్తన కలిగి మంచిగా మారితే రౌడీ షీట్ తొలగింపు**



ప్రజాపక్షం/నల్లగొండ : రాబోయే పార్లమెంటు ఎన్నికలు,శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి పండుగల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ శాంతి భద్రతలకు విఘాతం పాల్పడే చర్యలు తప్పవు అని జిల్లా ఎస్ పి చందన దీప్తి అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 354 కేసులలో 693 మంది పాత నేరస్తులు,రౌడీ షీటర్‌లలో 80 మంది ముఖ్యమైన రౌడీ షిటర్లకు పిలిపించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. జిల్లా పరిధిలో రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలో ఉన్నాయని,చట్ట వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడితే చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని అన్నారు. ప్రతి ఒక్కరి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని అన్నారు. ఎవరైన బైండవర్ ను ఉల్లంఘించి మళ్ళీ నేరాలకు పాల్పడితే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ నమోదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో మెలిగే వారికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, తమ పాత పద్ధతులను వదులుకొని సత్ప్రవర్తనతో మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహాదా పడినట్లయితే, వారిపై ఉన్న రౌడీ సీట్లు తొలగించడానికి కృషి చేస్తామని అన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో జిల్లా పరిధిలో గల రౌడీ షీటర్ లు ఎటువంటి అలజడి సృష్టించకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేస్తామన్నారు.

## ఏదుల నుండి డిండి ప్రాజెక్టుకు నీళ్లు

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



# దొంగలు ఉన్నారు జాగ్రత్త



**ప్రజాపక్షం/ రామన్నపేట :** గత కొద్ది రోజులుగా మండలం చుట్టుపక్కల రాత్రి వేళల్లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఆరుబయట నిద్రిస్తున్న మహిళల మెడలో నుంచి దొంగలు ఆభరణాలను దొంగలించుకు వెళ్తున్నారని, ప్రజలు జాగ్రత్తలు ఉండాలని ఎస్ఐ పి.మల్లయ్య అన్నారు. ఎవరూ కూడా ఆరుబయట నిద్రించవద్దని, ఒకవేళా అలా నిద్రించాల్సి వస్తే ఆభరణాలను బీరువాలో కాకుండా మీకు గుర్తుండే స్థలంలో భద్రపరుచుకోవాలన్నారు. తాళం వేసిన ఇండ్లలో దొంగలు పడడానికి అవకాశాలు ఉన్నందున తాళాలు వేసి ఎటు వెళ్లినా తాళం వేసినట్లు కనపడకుండా కర్టన్లు వేసుకోవాన్నారు. ఇంట్లో లైట్ వేసుకోవాలని సూచించారు. పొలం పనులకు ఒంటరిగా వెళ్లే మహిళలు మెడలో బంగారం ధరించరాదన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానంగా కనపడితే 100కు గాను 8712662487కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు.

# పూర్వవిద్యార్థుల సహకారంతో సిసి కెమెరాల ఏర్పాటు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003/2004 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.30వేలతో పాఠశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా శనివారం సిసి కెమెరాలను ఎస్ఐ రవీంద్రనాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో విద్యాసంస్థల భద్రత దృష్ట్యా పాఠశాల పూర్వ విద్యార్థులు సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.పాఠశాల భద్రతకై హెచ్ఎం బట్టు మధు కోరిన వెంటనే తమ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సిసి కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించినట్లు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులకు హెచ్ఎం మధు ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,ఏపిపిసి చైర్మన్ శ్రావణి, ఉపాధ్యాయులు నరసకుమారి,పద్మావతి,సైదులు,రషీద్‌ఖాన్,వెంకటేశ్వరరావు,ప్రభాకర్ రెడ్డి,అన్నపూర్ణ, నరసింహారావ,కళ్యాణి,రవి,కృష్ణప్రసాద్, శ్రీనివాసరావు,స్రవంతి,కల్పన, శ్రీనివాసరెడ్డి,సరస్వతీ పాల్గొన్నారు.

# మంత్రికి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వానపత్రిక అందచేత

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయ ప్రతిష్ఠ మహోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిని కలసి ఆహ్వానపత్రికను అందచేశారు.ఈ నెల 19,20,21 తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహించే ఆలయంలో విగ్రహ,ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, శ్రీరామ కళ్యాణ మహోత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు ఇరువురి కోరారు.మంత్రి ఉత్తమ్‌ను కలసిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చల కూరి ప్రకాష్,అలక సైదిరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు కొణతం సత్యానారాయణరెడ్డి,రాచకొండ రామమోహన్‌రావు, పులిజాల రమణారావు,గోళ్ల సుధాకర్ పాల్గొనారు.

# వార్డెన్ రాజాలుకు ఉగాది నంది అవార్డు



**ప్రజాపక్షం/ రామన్నపేట :** రామన్నపేట ప్రభుత్వ బాలికల హాస్టల్ వార్డెన్ రాజాలుకు ఉగాది నంది అవార్డు జాతీయ ప్రతిభ పురస్కారాల ఉత్సవం 2024 రాజమహేంద్రవరం తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఫిలాం ట్రోపిక్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న గజ్జల వెంకట్‌లక్ష్మీ రెడ్డి చేతుల మీదుగా ఉగాది నంది అవార్డును అందుకోవడం జరిగిందని రాజాలు తెలిపారు.

# అవకాశవాద రాజకీయాలను తరిమికొట్టాలి



**ప్రజాపక్షం/ మునుగోడు :** అవకాశవాద రాజకీయాలకు మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండానే అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు . శనివారం మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాలో నిర్వహించిన మునుగోడు మండల సిపిఎం జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సిపిఎం బోనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను పార్లమెంటుకు పంపాలని అన్నారు పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బిజెపి పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రైవేట్ పరం చేస్తూ దేశంలో ఎన్నడు లేని విధంగా నిరుద్యోగమును పెంచి పోషించిందని అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన చరిత్ర ఎర్రజెండదని అన్నారు. మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం , డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అయితగోని విజయ్ , జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్ , మునుగోడు నియోజకవర్గ సోషల్ మీడియా బాధ్యులు జేరిపోతుల ధనంజయ గౌడ్ , మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి , తదితరులు ఉన్నారు.

# హక్కులు, బాధ్యతలు టిఎస్‌యుటిఎఫ్‌కు రెండు నేత్రాలు



**ప్రజాపక్షం/ రామన్నపేట :** ఉపాధ్యాయుల సంక్షేమ కోసమే కాదు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడం టీఎస్‌యుటీఎఫ్ రెండు నేత్రాలు అని సంఘం జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. సంఘం 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ చేశారు. అనంతరం మండల వనరుల కేంద్రం ఆవరణలో మహనీయుల మాసం సందర్భంగా బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్ముల సేవలు మరువలేనివని కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంఈవో వి.శ్రీధర్ అన్నారు. బడుగుల, బలహీనవర్గాల అభివృద్ధి కోసం వారు చేసిన పోరాటాలు ఆదర్శనీయమని జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు జనపాల కిషన్, చైతన్యభారతి, ఎమ్మార్సీ సిబ్బంది భిక్షం, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ కన్జర్వేషన్ స్టేట్ లెవెల్ అవార్డు



**ప్రజాపక్షం/చండూరు :** నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వాటర్ కన్జర్వేషన్ లెవెల్ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. జల మండలి సూచనల మేరకు ,జల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలు పిలుపు మేరకు చండూరు గాంధీజీ స్కూల్ అపూర్వ స్పందన తో స్పందించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు జల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన ,చిత్రలేఖన పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి,జల సంరక్షణ పట్ల వారిలో ఆసక్తిని పెంపొందించడమే కాకండా ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మార్చి 22న సామూహిక జల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అందుకుగాను జలమండలి,మమత ఎడ్యూకేషనల్ సొసైటీ, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ , గాంధీజీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల సమన్వయంతో జల ప్రతిజ్ఞను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. అందులో పాల్గొన్నందుకు మార్గదర్శకంగా జల సంరక్షణ కోసం వివిధ కార్యక్రమాలలో భాగస్వాములైన గాంధీజీ స్కూల్ చండూరు యాజమాన్యానికి అభినందలు తెలియజేస్తూ వాటర్ కన్జర్వేషన్ 2024 అవార్డును గాంధీజీ సంస్థల వైస్ చైర్మన్,మమత ఎడ్యూకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి ,సేవ్ ఎర్త్ పౌండేషన్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డాక్టర్ టి.సురేందర్ , గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ సరికొండ వెంకన్న, ఎఎస్ఎన్ మూర్తిలకు అవార్డును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమం ముఖ్య అతిధి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్ రెడ్డి సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఇంటిలో కనీసం మూడు మొక్కలు ,ఒక ఇంకుడు గుంతను తప్పక నిర్మించుకొని , వర్షపు నీటిని పట్టుకోవాలని తెలిపారు. భూగర్భ జలాల పెంపు కోసం కృషి చేస్తేనే భవిష్యత్ తరాలకు నీటిని అందివ్వటం సాధ్యపడుతుందన్నారు. నీటి కొరత ఏర్పడకుండ ఉండాలంటే నీటి వృధాను ప్రతి ఒక్కరు అరికట్టాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం కోసం సాంకేతిక సలహాలు,సూచనల కోసం జల మండలి భూగర్భజల విభాగం అధికారులను లేదా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యూకేషనల్ సొసైటీ డైరెక్టర్ యానాల రాధిక, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి.సురేందర్,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సీఇఓ చైతన్య రెడ్డి,పి. సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను పరామర్శించిన ఎంఎల్ఏ కుంభం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి సోషల్ వెల్ఫేర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ అయి ఎరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం పరామర్శించారు. బాలురుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని మెరుగైన చికిత్స అందియ్యాలని డాక్టర్లను ఆయన ఆదేశించారు. అదేవిదంగా ఇలాంటివి పునరావృత్తం కావోద్దని హాస్టల్ సిబ్బందికి టీచర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాలకు రుణాలను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ :** చేనేత సహకార సంఘాలకు గతంలో ఇచ్చిన రుణాలను రద్దుచేసి, నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జల్ది రాములు కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చేనేత పనులు లేక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని, చేనేత సొసైటీలో ఉన్న నిల్వలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. చేనేత కార్మికులకు చేనేత మిత్ర అమలు చేయాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికుల కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్న కుటుంబానికైనా తెల్లరేషన్ కార్డు అందజేసి పెన్షన్ మంజూరు చేయాలని, జియో టాక్ చేసిన ప్రతి చేనేత కార్మికుడికి త్రిఫ్ట్ ఫౌండ్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు సుల్తాన్ పురుషోత్తం, మండల అధ్యక్షులు మహేశ్వర మురళి, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు సత్యానారాయణ,మండల చేనేత కార్మిక నాయకులు గుర్రం నరసింహ, సుల్తాన్ కృష్ణమూర్తి, శ్రీను, ఎలగందుల దేవదాస్, రచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ, బైకు ఢీ.. ఒకరు మృతి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** లారీ బైక్ ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణ పరిధిలోని ఏజిఐ గ్లాస్ ఫ్యాక్టరీ సమీపంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజమండ్రికి చెందిన ఎన్వికేవిఆర్ స్వామి(32), ఈజీఏ గ్లాస్ ఫ్యాక్టరీలో బి షిఫ్ట్ ముగించుకొని ఇంటికి వెళుతుండగా, లారీ ఢీ కొట్టింది. కాగా అతను అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని భువనగిరి ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేటితరానికి జార్జిరెడ్డి ఆదర్శణీయం



ప్రజాపక్షం/సూర్యాపేట : ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యార్థి సమస్యలపై, మూక దాడులపై తిరుగు బాటు చేసిన జార్జిరెడ్డి నేటితరం విద్యార్థులకు ఆదర్శనీయ మని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నాడు జార్జిరెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడారో నేడు వారే పాలకులుగా మారి పదేళ్ల అరాచక పాలన చేస్తున్నారన్నారు. దేశంలో విద్యారంగాన్ని విధ్వంసం చేసేందుకు నూతన జాతీయ విద్యావిధానంతో శాస్త్రీయ విద్యా విధానం అమలు కాకుండా అడ్డుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతం, రామాయణం, భాగవతం వంటి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చుతూ సైన్స్ వాస్తవాలను వెల్లడించే జీవపరిణామ సిద్ధాంతం లాంటి పాఠ్యాంశాలను తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే భాజపా మాత్రం వారి భావజాల వ్యాప్తి కోసం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. విద్యార్థి, నిరుద్యోగులు, యువతను నిర్లక్ష్యం చేస్తున్న బిజెపికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, నాయకులు వీరబోయిన రమేష్, వెంకటేష్, యాసిన్, సుహన్, రాజు, సుష్మ, లక్ష్మీ, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్న మాస్టర్ చావా తారక్ నంద



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్యే హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ డాక్టర్ చావా అశ్లేష దంపతుల కుమారుడు మాస్టర్ చావా తారక్ నంద ప్రతిష్టాత్మక ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన స్థానం దక్కించుకున్నాడు. ఇండియాలోనే అత్యంత వేగంగా అతి తక్కువ సమయంలో 100 దేశాల రాజధా నులు కేవలం ఒక నిమిషం 42 సెకండ్ల కాలవ్యవధిలో చెప్పినందుకు తాను ఈ రికార్డు సొంతం చేసుకున్నాడు. ఈ అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమం శనివారం ఢిల్లీ లోని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించారు. అదేవిధంగా 195 దేశాల రాజధానులను నాలుగు నిమిషాల యాభై సెకండ్ల వ్యవధిలో చెప్పినం దుకు తారక్ నంద అక్క చావా ఆకృతి కూడా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అప్రిసియేషన్ దక్కించుకున్నారు. తమ కుమారుడు ఈ అవార్డు దక్కించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని వారు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించు టకు తమ వంతు సహకారం ప్రోత్సాహకాలు అందించడా నికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఈ సంద ర్భంగా డాక్టర్ రాజకుమార్ తెలిపారు.

# దేవాలయ నిర్మాణానికి దాతల కృషి అమోఘం : ఎంఎల్ఎ



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : దేవాలయాల నిర్మాణా నికి దాతలు కృషి అమోఘం అభినందనీయమని భువన గిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రశంసిం చారు. భూధాన్ పోచంపల్లి మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ సీతారామ చంద్ర సహిత శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవా లయంలో శనివారం విగ్రహాల ప్రతిష్టాపన మహోత్స వంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యక్షులు సామ మధు సూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ సర్వి రవీందర్ గౌడ్, పడమటి బుచ్చి రెడ్డి, కాసుల చిన్న సత్తయ్య, సుర్వి యాదయ్య, శ్రీనివాస్ శ్రీనివాస్ గౌడ్, కళ్లెం అచ్చిరెడ్డి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొ న్నారు.

# న్యూస్ స్కూల్‌కు వాటర్ కన్జర్వేషన్ స్టేట్ లెవెల్ అవార్డు




ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ : జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూగర్భ జల విభాగం సీనియర్ అసిస్టెంట్ లక్ష్మయ్య అన్నారు. జల సంరక్షణ పట్ల వారిలో ఆసక్తిని పెంపొందించడంలో న్యూస్ స్కూల్ చేసిన కృషి కీ వాటర్ కన్జర్వేషన్ 2024 అవార్డును కార్య క్రమంలో గాంధీ సంస్థల వైస్ చైర్మన్, మమత ఎడ్యుకేష నల్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ టి. సురేందర్ లు న్యూస్ స్కూల్ కరస్పాండెంట్ కర్నాకర్ రెడ్డికి అవార్డు ను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఇంటిలో కనీసం మూడు మొక్కలు, ఒక ఇంకుడు గుంతను తప్పక నిర్మించుకొని, వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలి అన్నారు. భూగర్భ జలాల పెంపు కోసం కృషి చేస్తేనే తరాలకు నీటిని అందివ్వటం సాధ్యప డుతుందన్నారు. నీటి కొరత ఏర్పడకుండా నీటి వృథాను అరికట్టాలన్నారు. జలమండలి సూచనల మేరకు, జల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న యాజమాన్యం ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేష నల్ సొసైటీ డైరెక్టర్ యానాల రాధిక, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ టి సురేందర్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సీఈఓ చైతన్య రెడ్డి, పి. సాయి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంను కలిసిన పున్న కైలాస్ నేత



ప్రజాపక్షం/ మునుగోడు : నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి నేతలు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నా కైలాస్ నేత ఆధ్వర్యంలో శనివారం హైదరాబా ద్‌లో సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిశారు. ఈ సందర్భంగా భువనగిరి, నల్లగొండ అభ్యర్థుల గెలుపు కోసం జిల్లాలోని సీని యర్ నాయకుల సారథ్యంలో ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ పంచ్ న్యాయ్ గురించి వివరించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి ప్రతి ఒక్కరు సైనికుని వలె పని చేయాలని సిఎం సూచించారు. బిజెపి బారాసా మోసాలను బూత్ వరకు చెప్పాలన్నారు. కుల గణన కాంగ్రెస్ పార్టీ చేస్తుందని హామీ ఇచ్చారు. కష్టపడిన ప్రతి నాయకునికి, కార్యకర్తకు పార్లమెంట్ ఎన్నికల తర్వాత గుర్తింపు ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయప్రకాష్ రాపోలు, మాజీ ఎంపీపీ చమాల శ్రీనివాస్, మేకల మల్లయ్య,బొల్లం వెంకన్న, కాటం వెంకన్న, దేవదాస్, మిర్యాల విజయ్, ప్రమోద్, కృష్ణయ్య, ఈడెం చంద్ర శేఖర్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ప్రజాపక్షం/మునుగోడు : మునుగోడు మండలం సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని నేరటోనిగూడెం ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వప రిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యా యుల పాత్రలో బాధ్యతలు నిర్వర్తించి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధిం చారు. అనంతరం నిర్వహించిన కార్యక్ర మాన్ని ముఖ్య అతిథిగా ఎంఈఓ కె.నర్సింహ, ప్రధానోపాధ్యాయులు కె.మల్లయ్య, పిఆర్‌టియు నాయకులు పాల్గొని చక్కటి ప్రతిభను కనబర్చిన విద్యా ర్థులను అభినందించారు. స్కూలుకు నిర్మించిన ప్రహరీ గోడ , గేటును ప్రారం భించారు. వాటిని ఏర్పాటు చేసిన దాత నేరటి సైదులు, ప్రహరీగోడ ఫెన్సింగ్ దాతలు నేరటి నరసింహ, నేరటి చిన నర సింహ, యంపల్ల యాదగిరి, క్రీడా మైదానం దాతలు ఎంపల యంపల శంకర్, ఏంపల్ల మహేష్, అదేవిధంగా స్కూలుకు ఫ్యాను దాతైన యంపల్ల భీమయ్యలను ఎంఇఓ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు మల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ విజయ యాత్ర, బైక్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఏప్రిల్ 23న భువనగిరి పట్ట ణంలో జరగబోయే వీర హనుమాన్ విజయ యాత్ర, బైక్ ర్యాలీ విజ యవంతం చేయడం కోసం నల్గొండ రోడ్‌లోని ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించి వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పొత్నక్ రాఘవేందర్ మాట్లాడుతూ జరగబోయే ర్యాలీలో యువకులు హిందూ బంధువులు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని కోరారు. భవిష్యత్తులో హిందువులపై ఎవరైనా దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన యువత తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేసి హిందూ సంఘటన శక్తిని ప్రదర్శించా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నల్గొండ విభాగ్ వ్యవస్థా ప్రముఖ్ తాడెం పాండు, విశ్వహిందూ పరిషత్ జిల్లా కోశా ధికారి చామ రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవుల సాయి, పట్టణ అధ్యక్షులు కేమోజు మల్లికార్జున్, కార్యదర్శి సాల్వేరు వేణు, వల్ల బోజు సతీష్, జిల్లా ధర్మ ప్రసార్, ప్రముఖ్ కోకల సందీప్, మందిర్ అర్చక పురోహిత్ ప్రముఖ్ ఆకుల అనిల్, జిల్లా సహ కార్యదర్శి పోచంగళ్ళ బాబు, పాదరాజు మనోజ్ ముఖ్య కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం



ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, కన్వీనర్‌ల సమావేశం శని వారం నిర్వహించారు. ఎంపిడిఓ ఎండి నిరంజన్ వలి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో త్రాగు నీరు, విద్యుత్తు, మెజర్, మైనర్ రిపేర్స్, మూత్రశాలల రిపేర్, బాలిక లకు నూతన మూత్రశాల లునిర్మాణం పనులు 15 ఏప్రిల్ నుండి పనులు ప్రారంభించాలని కోరారు. రూ.25000 పనుల వరకు కమి టీకి ఆతరువాత ఒక లక్ష వరకు ఎంపిడిఓ ఆధ్వర్యంలో లక్షకు పైన కలెక్టర్ అప్రూవల్ ద్వారా పనులు చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో కమిటీల ద్వారా చేపట్టిన పనుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఎన్ఓ డి.స్వామి, ఏపీఎం, కె.పక్కిరయ్య, ఏఈ కే.ధనలక్ష్మి, సీసీలు, అన్ని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, పాఠశాల చైర్పర్సన్‌లు, వివో ఏలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

ప్రజాపక్షం/కోదాడ : ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యా యులు కృషి చేయాలని టిఎస్ యూటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఆర్.ధనమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరెడ్డిలు అన్నారు.శని వారం పట్టణంలోని యూటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యూటి ఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొని మాట్లా డారు.అధ్యయనం,అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.ఉపా ధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడా నికి కృషి చేయాలన్నారు. ఏప్రిల్ చివరి వారంలో గ్రామాల్లో గడపగ డపకు తిరిగి విద్యార్థులను నమోదు చేసుకోవాలన్నారు.ప్రైవేట్ కార్పొ రేట్ పాఠశాలలకు ధీటుగా పిల్లలకు విద్యను అందిస్తూ బదులను బలోపేతం చేయాలన్నారు.హక్కులతో పాటు బాధ్యతలను నిర్వ హించా ల న్నారు.అనంతరం పతాకావిష్కరణ చేసి వందనం చేశారు.కార్యక్రమంలో ఆడిట్ కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ, మండలాల అధ్యక్ష, కార్యదర్శులు మాతంగి శ్రీనివాస్, పిచ్చయ్య, మండవ ఉపేందర్, ఆంజనేయులు, బచ్చయ్య, నక్క శ్రీను, మోతీ లాల్, బాబు, దస్తగిరి, సీనియర్ నాయకులు కిషోర్, పాండురంగ చారి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాస్, డోర్నీస్, అక్షపతి శ్రీనివాసచారి పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ముందు ఉంటాం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సామాజిక సేవలో భాగంగా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎండ వేడిమికి వెళ్లే పాదాచారులకు దాహార్తిని తీర్చడం సంతృప్తిగా ఉందని స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బాసరాజు సురేష్ తెలిపారు. పట్టణంలోని గడియారం సెంటర్ ,తిరుమల థియేటర్, వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాలే కాక మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాహార్తిని తీరుస్తామని, అదేవిధంగా మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఫైర్ల శంకర్, జూలకంటి రాజశేఖర్ రెడ్డి, జంజీరాల రాజేష్, పైళ్ల భాస్కర్, సురేష్, కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్, పాల్గొన్నారు.

## మంచినీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని గ్రామాలలో నెలకొనివున్న మంచినీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చందాల భిక్షం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ మంచినీటి సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయాలన్నారు. గ్రామాలలో సిసి,డ్రైనేజీ నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పోరాటాలు చేస్తుందన్నారు.కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,షేక్ కాశీం, మాదూరి నర్సింహాచారి, సిద్దిల వెంకటయ్య పాల్గొన్నారు.

## నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం) :** పల్లెర్ల గ్రామంలో నవగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. నవగ్రహాల దాత మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, శశికల రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నరేందర్ గుప్తా, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, మాజీ వార్డు మెంబర్లు లోడి శ్రీహరి, వెంకన్న, రాజు, నర్సింహా రెడ్డి వేణుగోపాల స్వామి రథం దాత మర్రి గురువయ్య, కృష్ణారెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, బద్రి, మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, శేఖర్, మహేష్, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హక్కులు, బాధ్యతలు... రెండు ఉద్యమ నేత్రాలుగా అధ్యయనం



**ప్రజాపక్షం/మర్రిగూడ :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవవేడుకలు మర్రి గూడ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మర్రిగూడ పాఠశాల ఆవరణలో టిఎస్ యుటిఎఫ్ పతాకావిష్కరణను జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కులు బాధ్యతలు రెండు ఉద్యమ నేత్రాలుగా అధ్యయనం అధ్యాపనం, సామాజిక స్పృహ ,లక్ష్యాలతో రాష్ట్రంలో వివిధసేవా కార్యక్రమాలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి,ప్రభుత్వ విద్యా రంగం ను బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తూ వివిధ సమస్యల సాధనకు ఉద్యమపోరాటాలు చేస్తూ రాష్ట్రంలో యుటిఎఫ్ సంఘం తన వంతు పాత్ర పోషిస్తూ అగ్రగామిగా ఉన్నదని తెలిపారు. అకాల మరణం చెందిన ఉపాధ్యాయ కుటుంబాలకు కుటుంబ సంక్షేమ నిధి ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి రూ. ఆరు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తున్న సేవాభావం కలిగిన సంఘం యూటీఎఫ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పులిపాటి పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం వెంకటేశ్వర్లు, కోశాధికారి బి.యాదయ్య , జిల్లా ప్రతినిధి డి. సుందరయ్య, టి.మంజుశ్రీ వి.సుధారాణి ,టి. రత్నకుమారి, డి నారాయణ రెడ్డి, ఎం .అభిలాష్, షేక్ సులేమాన్, కే .వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**ప్రజాపక్షం/మర్రిగూడ :** శ్రీ గాయత్రి స్కూల్‌కు వాటర్ కన్జర్వేషన్ స్టేట్ లెవెల్ అవార్డు నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలోని జలమండలి, ప్రభుత్వ సూచనల మేరకు జల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థల పిలుపు మేరకు శ్రీ గాయత్రి స్కూల్ అపూర్వ స్పందనతో స్పందించి విద్యార్థులు వారి తల్లి దండ్రులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు జల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన చిత్రలేఖన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి జల సంరక్షణ పట్ల వారిలో ఆసక్తిని పెంపొందించడమే కాకుండా ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మార్చి 22న సామూహికంగా జల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అందుకుగాను జలమండలి మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండేషన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞానం ప్రతిష్ట సంస్థల సమన్వయంతో జల ప్రతిజ్ఞను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. గాంధీ సంస్థల వైస్ చైర్మన్ మమత ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గాంధీ సంస్థల రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ టి సురేందర్ శ్రీ గాయత్రి స్కూల్ ప్రిన్సిపాల్ అయితగోని పాండరయ్యకు అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ యానాల రాధిక, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సురేందర్, గాంధీ గ్లోబల్ సీఈవో చైతన్య రెడ్డి, జాజాల రామకృష్ణ, రఘు మోర యాదయ్య, స్వాతి, వసంత తదితరులు పాల్గొన్నారు.

## బిసిల రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** బీసీలను పట్టిపీడిస్తున్న పేదరికం, వెనుకబాటుతనం నుంచి వారిని బయటపడేసే ప్రయత్నంలో బీపీ మండల్ చేసిన కృషి మరువలేనిదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. మండల్ 42వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్ల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుబావుడు మండల్ అని అన్నారు. మండల్ కమీషన్‌లోని 40 సిఫారసులను పూర్తిగా అమలులోకి తెచ్చి బీసీల సమగ్రాభివృద్ధికి పాటుపడినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అన్నారు. మండల కమీషన్ రిపోర్ట్‌లో కేవలం రెండు సిఫారసులు మాత్రమే ప్రభుత్వం అమలు చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏండ్లు అయినా మిగిలిన సిఫారసులు అమల్లోకి రాకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమన్నారు. బీసీలకు జనాభా ప్రకారం 50శాతం కల్పించినప్పుడే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, పెదమాం వీరస్వామి, మంద శివ, ఈశ్వర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/చింతపల్లి :** అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ బి యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం బుద్ధవానిపల్లి గ్రామానికి చెందిన జనిగెల ఆంజనేయులు, ఎడ్ల తిరుపతిలు శనివారం ఎలాంటి అనుమతులు లేకుండా 25 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని అశోక్ లైలాండ్ వాహనంలో తరలిస్తుండగా చింతపల్లి శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ యాదయ్యకు పట్టుబడ్డారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని, బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## రాముని కల్యాణం కోసం నగదు వితరణ



**ప్రజాపక్షం/చిట్యాల :** ఈ నెల 17న జరిగే శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటిలోని అంబేద్కర్ నగర్‌లో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి గాను భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కూనూరు సంజయ్‌దాస్ శనివారం రోజున కమిటి సభ్యులకు రూ. 10వేల నగదును అందజేశారు. శ్రీరాముని పాలన, నీతి, ధర్మం ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. అలాంటి భగవంతుడి కోసం ప్రధాని నరేంద్ర మోదీ యావత్ భారత జాతి గుర్తుంచుకునేలా రామ మందిరాన్ని నిర్మించారని కొనియాడారు. రాముని కళ్యాణాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, పట్టణ ప్రజలందరికి ఈ సందర్భంగా సంజయ్‌దాస్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొడిగె అశోక్, మాస శ్రీనివాస్, పల్లె వెంకన్న, గంజి గోవర్ధన్, గుండాడల నరేష్, జయారపు రామకృష్ణ, చికలంమెట్ల అశోక్, పురం ప్రశాంత్, వెల్దుర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవలందించిన అంజిరెడ్డికి సన్మానం



**ప్రజాపక్షం/చిట్యాల :** సుదీర్ఘ కాలంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని పదవ తరగతి మూల్యాంకణ కేంద్రంలో సేవలందించిన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండకింది అంజిరెడ్డిని జిల్లా విద్యాధికారి కె భిక్షపతి శనివారం ఘణంగా సన్మానించారు. అంజిరెడ్డి వచ్చే జూన్‌లో పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఈ సంవత్సరమే చివరి మూల్యాంకనం కావడంతో ఆయనను డిఈవో సగౌరవంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్, నల్లగొండ మండల విద్యాధికారి అరుంధతి తదితరులు పాల్గొన్నారు

## మారుపాక మాజీ సర్పంచ్ మృతి



**ప్రజాపక్షం/ నిడమనూరు :** మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ముఖ్య అనుచరుడు, ఆయనకు సమీప బంధువైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారుపాక మాజీ సర్పంచ్ మేరెడ్డి సురేందర్ రెడ్డి(80) శనివారం ఉదయం హైదరాబాద్ లోని తన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. సురేందర్ రెడ్డి మారుపాక సర్పంచ్‌గా రెండు సార్లు, ఎంపిటిసిగా ఒకసారి, ఊట్కూరు సింగిల్ విండో చైర్మన్‌గా ఓసారి పని చేశారు. ఆయనకు ముగ్గురు కుమారులు ఉండగా, భార్య గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందారు, మూడు సంవత్సరాల క్రితం మెదడులో రక్తం గడ్డకట్టి తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయన ఆ సమయంలో మృత్యుంజయించి కొంతకాలం ఆరోగ్యంగానే ఉన్నారు. ఇటీవల తిరిగి అస్వస్థతకు గురైన ఆయన శనివారం మృత్యువాత పడ్డారు. సోమవారం స్వగృహం మారుపాకలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన పెద్ద కుమారుడు మేరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సురేందర్ రెడ్డి మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన టిప్పర్

**ప్రజాపక్షం/మఠంపల్లి:** ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొట్టిన ప్రమాద ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చింతలపాలెం మండలం చింత్రియాల గ్రామానికి చెందిన చడపంగు కిష్టయ్య, వారి కుమారుడు పవన్ (తండ్రి కొడుకు) ఇరువురు ద్విచక్రవాహనంపై స్వంత పనుల నిమిత్తం మఠంపల్లికి వెళ్లి తిరిగి వస్తుండగా మండలంలోని రఘునాథపాలెం సబ్‌స్టేషన్ వద్దు రాగానే మట్టిలోడ్‌తో వస్తున్న టిప్పర్ బైక్‌ను ఢీకొట్టడంతో ప్రమాదంలో పవన్ (13) అక్కడికక్కడే మృతి చెందగా తండ్రి కృష్ణయ్యకు తీవ్ర గాయాలవ్వడంతో అంబుల్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

## భువనగిరిలో బూర గెలుపు తథ్యం



**ప్రజాపక్షం/చండూరు :** భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపు నల్లేరుపై నడక అని బిజెపి జిల్లా నాయకులు నకిరెకంటి లింగస్వామిగౌడ్ అన్నారు. శనివారం ఆయన చండూరులో మాట్లాడుతూ భువనగిరి ఎంపిగా బూర నర్సయ్యగౌడ్ నియోజకవర్గం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారంలో 9వేల కోట్ల రూపాయల అబివృద్ధి నిధులు తీసుకొచ్చాడని అన్నారు. పేదల ఆరోగ్యం కోసం ఎయిమ్స్ ఆస్పిటల్, ఫ్లోరోసిస్ పరిశోదన కేంద్రం, హైవే రోడ్లు , ప్రస్తుతం సర్వే జరుగుతున్న గద్వాల టూ దోర్నకల్ రైల్వే ట్రాక్ నిర్మాణం పనులు కూడ ఆనాడు ఎంపిగా బూర నర్సయ్యగౌడ్ తీసుకొచ్చాడని తెలిపారు. కేంద్రంలో నాలుగు వందల సీట్లతో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు భువనగిరిలో బూర నర్సయ్య గెలుపు తద్యం అన్నారు.

## బిఆర్ఎస్‌కు మరో షాక్



**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మున్సిపాలిటీలో పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో బిఆర్ఎస్‌కు మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. నందికొండ మున్సిపాలిటీకి చెందిన ఏడవ వార్డు కౌన్సిలర్ నిమ్మల ఇందిర బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి హైదరాబాద్ మేయర్ గద్వాల విజయ లక్ష్మి చొరవతో ఎంపీ కే కేశవరావు ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీనితో సాగర్లో టిఆర్ఎస్ కు మరో ఎదురు దెబ్బ తగిలినట్లయింది. దీనితో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయినట్లయింది.

## బిసి సంఘం ఆధ్వర్యంలో బిపి మండల్ వర్ధంతి



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** బిపి మండల్ వర్ధంతి సందర్భంగా బిసి సంక్షేమ, ఉద్యోగ, యువజన సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న మండల్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ లు మాట్లాడుతూ సామాజికంగా విద్యాపరంగా వెనుకబడి ఉన్న కులాలను తరగతులను గుర్తించడానికి 1979 సంవత్సరంలో మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం రెండవ వెనకబడ తరగతుల కమిషన్ బీపీ మండల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, బి శంకర్ గౌడ్ , బత్తుల శ్రీనివాస్, వెంకన్న యాదవ్, చెరుపల్లి సదాశివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పాలనలో దళితులపై పెరిగిన దాడులు



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** సామాజిక సాంస్కృతిక విప్లవాలకు నాంది పలికిన మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను పాలకులు కనుమరుగు చేస్తున్నారని విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య అన్నారు. మహనీయుల జయంతిలను పురస్కరించుకొని కెవిపిఎస్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ ట్రస్ట్ భవన్‌లో మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలంకరణ చేయడం జరిగింది. అనంతరం మెగా రక్తదాన శిభిరాన్ని కార్డియాలజీ డాక్టర్ పగిళ్ల ధరణిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ దేశంలో వెనుకబడిన దళితులకు,ఆదివాసులకు,ప్రత్యేకమైన హక్కులు కావాలని పూలే అంబేద్కర్ లాంటి మహనీయులు కొట్లాడితే వారి హక్కులనే కాలరాయడమే టార్గెట్ గా పెట్టుకొని బిజెపి పాలిస్తుందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో దళితులపైన ఆదివాసీలపైన దాడులు తీవ్రతరం అయ్యాయని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో నివేదికలే స్పష్టం చేస్తున్నాయన్నారు. దేశంలో పెరిగిపోయిన నిరుద్యోగిత,పౌష్టికాహార లోపం, పెరిగిన శిశు మరణాల రేటు దళితుల స్థితిగతులను తెలియజేస్తున్నాయన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున మాట్లాడుతూ పూలే అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత దళిత ఆదివాసి బహుజన సమాజంపై ఉందని అందులో భాగంగానే కెవిపిఎస్ ప్రతి ఏటా పూలే అంబేద్కర్ జన జాతర నిర్వహించడంతోపాటు భిన్న రూపాలలో మానీయుల స్పూర్తిని సమాజంలోకి తీసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రెమిడాల పరుషరాములు, సత్యనారాయణ, ఎడ్ల సైదులు, నరసింహ, పందుల సైదులు, బకరం శ్రీనివాస్, అయితగోని జనార్ధన గౌడ్, పాలడుగు ప్రభావతి, అద్దంకి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ హైస్కూల్‌కు వాటర్ కన్జర్వేషన్ స్టేట్ లెవెల్ అవార్డు




**ప్రజాపక్షం/నాంపల్లి ;** నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ హైస్కూల్ జల మండలి సూచన మేరకు జల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థల పిలుపు మేరకు పాఠశాలలో అపూర్వ స్పందనతో స్పందించి విద్యార్థులు వారి తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు జల సంరక్షణ పై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. జల సంరక్షణ పట్ల వారికి ఆసక్తిని పెంపొందించడమే కాకుండా ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మార్చి 22న సామూహికంగా జల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అందుకు గాను జల మండలి మమత ఎడ్యుకేషన్ సొసైటి ఫౌండేషన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలి గాంధీ జ్ఞానం ప్రతిష్ట సంస్థల సమన్వయంతో జల ప్రతిజ్ఞను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. అందులో పాల్గొన్నందుకు మార్గదర్శకంగా జల సంరక్షణ కోసం వివిధ కార్యక్రమాలలో భాగస్వాములైన శాంతినికేతన్ హై స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తూ వాటర్ కన్జర్వేషన్ 2024 అవార్డును గాంధీ సంస్థల వైస్ చైర్మన్ మమత ఎడ్యుకేషన్ సొసైటి వ్యవస్థాపకులు డా. యనాల ప్రభాకర్‌రెడ్డి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి డా. టి సురేందర్‌లు, గాంధీ జీ హై స్కూల్ కరస్పాండెంట్ డా కోడి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ బంధనాదం సురేష్‌లకు అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషన్ సొసైటి డైరెక్టర్ యనాల రాధిక , సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవసాపకులు డా. టి సురేందర్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలి సీఈవో చైతన్యరెడ్డి. సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ప్రజాపక్షం/ మాడుగులపల్లి :** మండలం మాచనపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ చెందిన 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ హోంమంత్రి వర్యులు కుందూరు జానారెడ్డి అధ్యక్షతన ఎంఎల్ఏ కుందూరు జయ వీర్ , నల్లగొండ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్ ఆధ్వర్యంలో ధర్మాపురం మాజీ సర్పంచ్ చింతారెడ్డి సైది రెడ్డి, నిడమానూరు పిఏసి డైరెక్టర్ చింతరెడ్డి భాస్కర్‌రెడ్డి చొరువతో చేకూరి హన్మంతు రావు అనుచరుడు కొండేటి ఇసాక్ , యాదయ్య, పెద్ద లింగయ్య, శ్రీను, భాస్కర్, సైదులు, నాగయ్య, సుదర్శన్,గన్నేపాక మహేష్, కుక్కముడి రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల్లో కుందూరు జయ వీర్‌కు మద్దతు ఇచ్చి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కి అధిక సంఖ్యలో ఓట్లు సాధించారు. నల్లగొండ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్ గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతునట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు లింగారెడ్డి,తుమ్మల బక్క రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



**ప్రజాపక్షం / మాడుగులపల్లి :** మండల పరిధిలోని కన్నేకల్ గ్రామంలో 12,13, 14 వ తారీకులలో జరగబోయే శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శనివారం కన్నేకల్ గ్రామానికి చెందిన కొత్తపల్లి( క్రీస్తు శేషులు కొండయ్య చారి ), జయమ్మ దంపతుల ముగ్గురు కుమారులు కొత్తపల్లి సైదాచారి, కొండల్ చారి, వెంకట్ చారి ముగ్గురు కలిసి కన్నెకల్ గ్రామంలో జరుగుతున్నటువంటి శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి వివిధ గ్రామాల నుండి హాజరైనటువంటి భక్తులకు సుమారు వెయ్యి మందికి ముగ్గురు అన్నదమ్ములు కలిపి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక భక్తుడు వాళ్ళ కుటుంబాన్ని భగవంతుడు ఎల్లవేళలా చల్లగా చూడాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మీక భావనను అలవర్చుకోవాలని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల పరిధిలోని చింతచెట్టుతండాలో శనివారం నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి, దేవులసాథ్ బాపూజీ, ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలతో కలిసి పాల్గొని ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఎంఎల్ఏను, ఎంపిపి తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిసిసి సభ్యులు డా. వేణుధర్‌రెడ్డి, జాల నర్సింహారెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ మునిసిపల్ చైర్మన్ దేవేందర్‌నాయక్, గాజీనగర్ ఎంపిటిసి నేనావత్ లక్కిదాస్ నాయక్, ఎంపిటిసి జగన్, మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్ రెడ్డి, ఎస్సి, ఎస్టి కమిషన్ సభ్యుడు నేనావత్ రాంబాబునాయక్, మాజీ సర్పంచ్ కైకా బద్దునాయక్, మాజీ ఉప సర్పంచ్‌లు గంధం సురేష్, మంగ్యనాయక్, బావోజీలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆలేరు వ్యాపాన ఆధ్వర్యంలో నడిచే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏడిఏ వెంకటేశ్వర రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ తాము తెచ్చిన ధాన్యానికి మద్దతు ధర రూపాయలు 2023 క్వింటాలకు పొందాలని కోరారు. మండలంలో మొత్తం 10 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు జరుగుతుందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం తమ ధాన్యానికి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని దీప్తి, ఏఈవోలు శివకుమార్, నాగార్జున, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు మధు, స్వామి, శ్రీనివాస్, సంజయ్, సుదీర్, సాయి, నందన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధికార ప్రతినిధిగా అనిత

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని కుర్మపల్లి గ్రామ ఎంపిటిసి ఎగిరిశెట్టి అనితను నల్లగొండ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినట్టు ఆ పార్టీ తెలిపింది. నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం అనితకు పార్టీ నాయకత్వం నియామక పత్రం అందజేసింది. ఈ సందర్భంగా అనిత బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆమే తెలిపారు.

## భువనగిరిలో బూర విజయం తథ్యం

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** భారతీయ జనతా పార్టీ నార్కట్‌పల్లి పట్టణంలో పార్లమెంటు ఎన్నికలలో విజయం దిశగా ఎలా ముందుకు సాగాలని పార్టీ మండల అధ్యక్షులు కొరివి శంకర్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, యువ మొర్చ నియోజకవర్గం కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, దళిత మోర్చ మండల అధ్యక్షులు ఏర్పుల లింగస్వామి, గిరిజన మోర్చా అధ్యక్షులు ఉంద్రాతి నవీన్, మాజీ వార్డు సభ్యులు జిల్లా నాయకులు మేడబోయిన శ్రీనివాస్, నోముల నాగరాజు, చేపూరి రాజు, వడ్డేగోని రామలింగం, బూత్ అధ్యక్షులు పాలకూరి రమేష్, నడింపల్లి పార్థసారథి, జినుకుల లింగస్వామి, ఏర్పుల పరమేష్, మండల నాయకులు రాయగిరి శివ శంకర్, కిరణ్ , పామనుగుల శివ, బొల్లెద్దు రామలింగం, లింగాల రమేష్, మేడబోయిన శేఖర్, పుల్లెంల రాము, కట్ట లింగారెడ్డి, పుల్లెంల సాయి విక్రమ్, నీలం శివ రాము తదితరులు పాల్గొన్నారు.